ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

ఐ.ఏ.ఎస్ – శ్రీ ఐ. శ్రీనివాస్ శ్రీనరేష్, ఐ.ఏ.ఎస్.(1995) – ప్రైవేటు వ్యవహారాల పై Ex- ఇండియా ఆర్జిత సెలవు మంజూరు - ఉత్తర్వులు – జారీ.

సాధారణ పరిపాలన (అతి గోపనీయం .ఏ) శాఖ

జీ.ఓ.ఆర్.టి సంఖ్య:1099 తేది:17.05.2019

పరిశీలించండి:

శ్రీ ఐ. శ్రీనివాస్ శ్రీనరేష్, ఐ.ఏ.ఎస్.(1995), ప్రభుత్వ కార్యదర్శి, పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ, వారి లేఖ. సంఖ్య.18/Pers/2019, తేది:09.05.2019.

***

ఉత్తర్వులు :-

పై సూచికలో నివేదించిన పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, అఖిల భారత సర్వీసులు (సెలవు) నియమాలు, 1955, ప్రకారము, శ్రీ ఐ. శ్రీనివాస్ శ్రీనరేష్, ఐ.ఏ.ఎస్. (1995), ప్రభుత్వ కార్యదర్శి (గనులు), పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ వారికి, వ్యక్తిగత వ్యవహారాల పై యు.కె వెళ్ళుటకు, 5 రోజుల Ex-ఇండియా ఆర్జిత సెలవును తేది.08.07.2019 నుండి తేది.12.07.2019 వరకు మంజూరు చేయడమైనది. మరియు ముందస్తు, తరువాతి కాలము నాటి సాధారణ సెలవులైన తేది.06.07.2019, 07.07.2019, 13.07.2019 మరియు 14.07.2019 నాడు వినియోగించు కొనుటకు గాను అనుమతించడమైనది. పై సెలవు కాలంలో సదరు అధికారి భారత దేశము ను వదిలి వెళ్ళుటకు గాను అనుమతించడమైనది.

2. F.R.26 (b) (II) ప్రకారం, శ్రీ ఐ. శ్రీనివాస్ శ్రీనరేష్, ఐ.ఏ.ఎస్. (1995), ను ప్రస్తుత వేతనం నందు కొనసాగిస్తూ అతను సెలవులో వెళుతున్నారని ధృవీకరించబడినది.

3. యు.కె. దేశంను, సందర్శించడానికి అయ్యే ఖర్చును, శ్రీ ఐ. శ్రీనివాస్ శ్రీనరేష్, ఐ.ఏ.ఎస్. (1995) వారి వ్యక్తిగత పొదుపు మొత్తము నుండి స్వంతముగా భరించునను విషయమును నమోదు చేయడమైనది. పై పర్యటనకు సంభందించి, సదరు అధికారి దగ్గరి బంధువుల నుండి తప్ప ఏ విదేశీ ప్రభుత్వము నుండి కాని/ ప్రైవేటు సంస్థ నుంచి కాని ఎటువంటి ఆతిధ్యమును స్వీకరించరాదు.

4. పై సెలవు కాలము నందు, శ్రీ సోలమన్ అరోకియా రాజ్, ఐఏఎస్ (2000), ప్రభుత్వ కార్యదర్శి & సి ఐ పి, పరిశ్రమలు & వాణిజ్య శాఖ వారు, (i) ప్రభుత్వ కార్యదర్శి (గనులు), పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ మరియు (ii) ప్రభుత్వ కార్యదర్శి (చేనేత & జౌళి), పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ పదవులకుగాను ఇంచార్జ్ భాద్యతలను నిర్వహించెదరు.

5. పై సెలవు కాలము నందు, పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ వారు, డైరెక్టర్, గనుల శాఖకు గాను తగిన ఇంచార్జ్ ఏర్పాట్లు చేయుదురు.

6. సెలవు నుండి తిరిగి వచ్చిన తరువాత, శ్రీ ఐ. శ్రీనివాస్ శ్రీనరేష్, ఐ.ఏ.ఎస్. (1995), వారిని మరల ప్రభుత్వ కార్యదర్శి (గనులు), పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ గా నియమించడమైనది. సదరు అధికారిని తదుపరి ఉత్తర్వులు జారీ చేయువరకు (i) ప్రభుత్వ కార్యదర్శి (చేనేత & జౌళి), పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ మరియు (ii) డైరెక్టర్, గనుల శాఖ పదవులకు గాను పూర్తి అదనపు బాధ్యతలపై నియమించడమైనది.

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ వారి ఆదేశములమేరకు మరియు వారి పేరు మీదుగా జారిచేయాడమైనది)

ఎల్.వి. సుబ్రహ్మణ్యం

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

ప్రతి:-

శ్రీ ఐ. శ్రీనివాస్ శ్రీనరేష్, ఐ.ఏ.ఎస్. (1995), ప్రభుత్వ కార్యదర్శి (గనులు), పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ వారికి.

(త్రిప్పి చూడుము)

శ్రీ సోలమన్ అరోకియా రాజ్, ఐఏఎస్ (2000), ప్రభుత్వ కార్యదర్శి & సి ఐ పి, పరిశ్రమలు & వాణిజ్య శాఖ వారికి.
చెల్లింపులు మరియు ఖాతాల అధికారి, ఆంధ్ర ప్రదేశ్, విజయవాడ.

<u>నకలు ప్రతి:</u>

పరిశ్రమలు మరియు వాణిజ్య (ఓ.పి) శాఖ.
ప్రధాన గణకుడు (A & E), ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.
ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి / ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ) వారల వ్యక్తిగత కార్యదర్శులు
విడి ప్రతి / స్టాక్ ఫైల్.

// ఉత్తర్వులమేరకు జారి చేయడమైనది //

విభాగాధికారి (అతి గోపనియ)